# GENERAL SCIENCE , Paper – I

(Physical Sciences)

(English Version)

**Time: 2 Hours 45 Min.** **Parts A and B** **Maximum Marks : 40**

**Instructions :**

1. ప్రశ్న పత్రంలో Part-A మరియు Part-B విభాగాలు ఉంటాయి.
2. 15 Min. ల సమయం ప్రశ్న పత్రం చదవడానికి కేటాయించబడినది.
3. Part-A లో ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానాలను ప్రత్యేక సమాధాన పత్రంలో వ్రాయవలెను.
4. Part-B నందు ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానములను అందులోనే వ్రాసి, దానిని Part-A కు సంబంధించిన సమాధాన పత్రానికి కలిపి కట్టవలెను.
5. అన్ని ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

---

**PART-A** **Max. Marks : 30**

**Section - I** 4 x 1 = 4 Marks

**Note :**

1. అన్ని ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.
2. ప్రతి ప్రశ్నకు ఒక్క మార్కు.

**1.** మనం కొన్ని శబ్దాలను మాత్రమే వినగలము. అలాంటి శబ్దాల పౌనఃపున్యము యొక్క అవధిని తెల్పండి.

**2.** ఈ క్రింది పదార్థాలను థర్మో ప్లాస్టిక్స్ మరియు థర్మో సెట్టింగ్ ప్లాస్టిక్స్ గా వర్గీకరించండి.

ఎలక్ట్రిక్ స్విచ్ కుక్కర్ పిడి

ప్లాస్టిక్ బాటిల్ పాలిథీన్ సంచి

**3.** శిలాజ ఇంధనాలకు రెండు ఉదాహరణలు ఇవ్వండి.

**4.** శైలజ ఒక పండును చెట్టు పై నుండి జార విడచింది. చెట్టు యొక్క ఎత్తు m. ఆ పండు పై ఏ బలం పని చేస్తుందో ఊహించి వ్రాయండి.

**Section - II** 5 x 2 = 10 Marks

**Note :**

1. అన్ని ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.
2. ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు.

**5.** స్పర్శ బలాలకు మరియు క్షేత్ర బలాలలకు మధ్య గల తేడాలను వ్రాయండి.

**6.** ఆభరణాల తయారీలో ఏ లోహాలను ఉపయోగిస్తారు ? ఎందుకు ?

**7.** ఘర్షణ లేని ప్రపంచాన్ని ఊహించండి. మీ అభిప్రాయాన్ని వ్రాయండి.

**8.** ఈ దిగువ పట్టికను పరిశీలించండి.

| రెసిన్ సంకేత చిహ్నం | రకం | రీసైకిల్ అగునా ? | రెసిన్ సంకేత చిహ్నం | రకం | రీసైకిల్ అగునా ? |
|---|---|---|---|---|---|
| 1 | PET | √ | 4 | LDPE | X |
| 2 | HDPE | √ | 5 | PP | X |
| 3 | PVC | X | 6 | PS | X |

IGNITE PHYSICS THINK BETTER ignitephysics.weebly.com

ఈ దిగువ ప్రశ్నలకు సమాధానాలు వ్రాయుము.

(i) ఇళ్ళలో నీటి సరఫరాకు ఉపయోగించే పైపులు రీసైకిల్ చేయబడతాయా ?

(ii) ఫ్లెక్సి బ్యానర్లు పాలిస్టైరీన్ తో తయారు చేస్తారు. వీటిని రీసైకిల్ చేయవచ్చా ?

**9.** ఈ దిగువ పట్టికను పరిశీలించండి.

| ఇంధనం | కెలోరిఫిక్ విలువ | ఇంధనం | కెలోరిఫిక్ విలువ |
|---|---|---|---|
| పెట్రోల్ | 45000 KJ/Kg | LPG | 55000 KJ/Kg |
| డీజిల్ | 45000 KJ/Kg | బయోగ్యాస్ | 35000 - 40000 KJ/Kg |
| CNG | 50000 KJ/Kg | హైడ్రోజన్ | 150000 KJ/Kg |

ఈ దిగువ ప్రశ్నలకు సమాధానాలు వ్రాయుము.

(i) శక్తి ఉత్పాదనకు మంచి ఇంధనము ఏది ?

(ii) 200 గ్రాముల డీజిల్ ను దహనం చెందిస్తే వెలువడే శక్తి ఎంత ?

## Section - III  4 x 4 = 16 Marks

**Note :**

1. అన్ని ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.
2. ప్రతి ప్రశ్నకు నాలుగు మార్కులు.
3. ప్రశ్నలలో అంతర్గత ఎంపిక ఉంటుంది.

IGNITE PHYSICS * THINK BETTER * ignitephysics.weebly.com

**10.** నిత్య జీవితంలో ఘర్షణ ఉపయోగపడే ఏవైనా ఎనిమిది సందర్భాలను వ్రాయుము.

(OR)

ధ్వని కాలుష్యానికి కారణాలను తెల్పండి. దాని ప్రభావాలను వ్రాయండి. ధ్వని కాలుష్యాన్ని తగ్గించడానికి తీసుకోవలసిన చర్యలు ఏమిటి ?

**11.** భూమిలో పెట్రోలియం ఎలా ఏర్పడుతుందో వివరించండి.

(OR)

శీఘ్ర దహన పదార్థాలు మరియు స్వత:సిద్ధ దహన పదార్థాల మధ్య తేడాలను వ్రాయండి.

**12.** ధ్వని ఉత్పత్తి చేసే కంపనాల పౌన:పున్యం నకు కీచుదనానికి మధ్య గల సంబంధాన్ని వ్రాయండి. దీనిని నిరూపించుటకు ఒక కృత్యాన్ని సూచించండి.

(OR)

ధ్వని ప్రసారానికి పదార్థ యానకం అవసరం - అని నిరూపించుటకు ఒక పద్ధతిని వివరించండి.

**13.** నేలబొగ్గును వేడి చేయడం వల్ల వెలువడే వాయువు మండుతుంది. ఈ ప్రయోగశాల కృత్యానికి సంబంధించిన చక్కని పటాన్ని గీచి భాగాలను గుర్తించండి.

(OR)

మండడానికి ఆక్సిజన్ తప్పనిసరిగా అవసరం అవుతుంది. ఈ ప్రయోగశాల కృత్యానికి సంబంధించిన చక్కని పటాన్ని గీచి భాగాలను గుర్తించండి.

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com

# GENERAL SCIENCE , Paper – I

(Physical Sciences)

(English Version)

**Time: 2 Hours 45 Min.** **Parts A and B** **Maximum Marks : 40**

**PART-B** **Maximum Marks : 10**

This Question paper contains 4 printed pages.

**Instructions :**

1. అన్ని ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.
2. ప్రతి ప్రశ్నకు ½ మార్కు.
3. కొట్టివేతలు, దిద్దవేతలకు మార్కులు కేటాయించబడవు.
4. Part-B నందు ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానములను అందులోనే వ్రాసి, దానిని Part-A కు సంబంధించిన సమాధాన పత్రానికి కలిపి కట్టవలెను.
5. ప్రతి ప్రశ్నకు సరియైన సమాధానాన్ని ఎంపిక చేసుకుని, దానిని సూచించే ఆంగ్ల 'CAPITAL LETER' ను ప్రక్కన ఇవ్వబడిన బ్రాకెట్లలో వ్రాయవలెను.

---

**Section - IV** **20 x ½ = 10** Marks

**14.** అంశాలు:

i) స్పర్శ వైశాల్యం

ii) అభిలంబ బలం

పై వానిలో ఘర్షణను ప్రభావితం చేసే అంశాలు ? [ ]

(A) (i) మాత్రమే (B) (ii) మాత్రమే

(C) (i) మరియు (ii) (D) పైవేవీ కాదు

IGNITE PHYSICS * THINK BETTER *
ignitephysics.weebly.com

**15.** ధ్వని తీవ్రతకు ప్రమాణాలు [ ]

(A) డెసిబెల్ (B) కంపనాలు/సెకన్

(C) న్యూటన్ (D) కంపనాలు

**16.** పదార్థములు:

i) ఇనుము ii) నీరు iii) పాలు iv) గాలి

పై వానిలో ఏ పదార్థం గుండా ధ్వని ప్రయాణం చేయగలదు ? [ ]

(A) (i) మాత్రమే (B) (i) and (ii) మాత్రమే

(C) (i) , (ii) మరియు (iii) (D) (i), (ii), (iii) మరియు (iv)

**17.** జతపరచండి:

| Set – I | Set – II |
|---|---|
| i) వీణ | (a) గాలి |
| ii) పియానో | (b) తీగ |
| iii) తబల | (c) సాగదీబడిన పొర |

సరియైన సమాధానాన్ని ఎంపిక చేయండి: [ ]

(A) (i)-a, (ii)-b, (iii)-c (B) (i)-c, (ii)-b, (iii)-a

(C) (i)-b, (ii)-c, (iii)-a (D) (i)-b, (ii)-a, (iii)-c

18. భావన (A) : ధ్వని శూన్యం గుండా ప్రయాణించలేదు

కారణం (R) : ధ్వని ప్రసారానికి పదార్థ యానకం అవసరం

సరియైన సమాధానాన్ని ఎంపిక చేయండి: [ ]

(A) A సరియైనది మరియు R సరియైనది. R అనేది A కు సరియైన వివరణ.

(B) A సరియైనది మరియు R సరియైనది. R అనేది A కు సరియైన వివరణ కాదు.

(C) A సరియైనది మరియు R సరియైనది కాదు.

(D) A సరియైనది కాదు మరియు R సరియైనది.

19. నకిలీ ఉన్ని [ ]

(A) రేయాన్ (B) నైలాన్

(C) అరకిలిక్ (D) బేకలైట్

20. రేయాన్ తయారీకి అవసరమైనది .............................. [ ]

(A) నేల బొగ్గు (B) ఆక్సిజన్

(C) ఉన్ని (D) సెల్యులోజ్

21. లోహము. కానీ ఘన పదార్థం కాదు. [ ]

(A) జింక్ (B) ప్లాటినం

(C) పాదరసము (D) సీసం

22. లోహాలను సన్నని తీగలుగా చేయగల ధర్మం ...................................... [ ]

(A) స్తరణీయత (B) ధ్వని గుణం

(C) ద్యుతి గుణం (D) తాంతవత

23. ద్రవ బంగారం [ ]

(A) నేల బొగ్గు (B) కోల్ తార్

(C) నీరు (D) పెట్రోలియం

24. "కంపనాలు లేకుండా ధ్వని ఉత్పత్తి అవుతుంది" , అని కళావతి అన్నది.

పై వాక్యము .................................. [ ]

(A) సత్యము (B) అసత్యము

(C) చెప్పలేము (D) సందర్భాన్ని బట్టి నిజం కావచ్చు

25. నూలు దారం : చెట్లు : : ఉన్ని దారం : ________________ [ ]

(A) మొక్కలు (B) జంతువులు

(C) పెట్రోలియం (D) పట్టు పురుగు

26. P : గాలిలో 20 cm పొడవున్న స్కేలు చేసే కంపనాల సంఖ్య

Q : గాలిలో 5 cm పొడవున్న స్కేలు చేసే కంపనాల సంఖ్య [ ]

(A) $P = Q$ (B) $P > Q$

(C) $P < Q$ (D) $P \leq Q$

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com

IGNITE PHYSICS* THINK BETTER
ignitephysics.weebly.com

**27.** ఆట టెలిఫోన్ ను తయారు చేయడానికి అవసరమైన సామాగ్రి [ ]

(A) రెండు పేపర్ కప్పులు, సూది

(B) మూడు పేపర్ కప్పులు, దారం

(C) రెండు పేపర్ కప్పులు, సూది, దారం

(D) నాలుగు పేపర్ కప్పులు, రబ్బరు ముక్క, బెలూన్

**28.** లోహాలతో ఆమ్లాల చర్య వల్ల సాధారణంగా వెలువడే వాయువు ఏది ? [ ]

(A) ఆక్సిజన్ (B) నైట్రోజన్

(C) కార్బన్ డై ఆక్సైడ్ (D) హైడ్రోజన్

**29.** భూతద్దం (కుంభాకకార కటకం) తో పేపర్ కప్ ను ఎండలో మండించవచ్చును.

ఈ కృత్యం నుండి పరిశీలించదగిన అంశము ? [ ]

(A) మండించడానికి నిప్పు కావాలి (B) మండించడానికి కాంతి కావాలి

(C) మండించడానికి భూతద్దం కావాలి (D) మండించడానికి సరియైన ఉష్ణోగ్రత కావాలి

**30.** ఇవ్వబడిన FBD ని పరిశీలించండి.



చెక్క దిమ్మెపై ఎన్ని బలాలు పనిచేస్తున్నాయి ? [ ]

(A) 4 (B) 3

(C) 2 (D) 1

**31.** కొన్ని జీవులు ఉత్పత్తి చేసే ధ్వని కీచుదనం పెరిగే క్రమంలో ఇవ్వబడినది.

సింహం < పురుషుడు < స్త్రీ < పిల్లవాడు < కీటకం

క్రింది వారిలో అధిక కీచుదనం గల ధ్వని ఉత్పత్తి చేసేది ఎవరు ? [ ]

(A) 30 సంవత్సరాల యువతి (B) 6 సంవత్సరాల బాలుడు

(C) 9 సంవత్సరాల బాలిక (D) బొద్దింక

**32.** టెర్లిన్ ను కాటన్ తో మిశ్రణం చెందించి టెరికాట్ ను తయారు చేస్తారు.

టెర్లిన్ ను ఉన్ని తో మిశ్రణం చెందించి టెరిఊల్ ను తయారు చేస్తారు.

టెరిఊల్ మరియు టెరికాట్ లలో ఉమ్మడిగా ఉండే అణుఘటకం ఏది ? [ ]

(A) నూలు (B) ఉన్ని

(C) టెర్లిన్ (D) పాలిస్టర్

**33.** ఈ దిగువ పట్టికను పరిశీలించండి.

| పదార్థం | లోహం / అలోహం | తాంతవత ధర్మం కలిగి ఉంటుందా ? |
|---|---|---|
| పాదరసము | లోహం | లేదు |
| సల్ఫర్ | అలోహం | లేదు |
| మెగ్నీషియం | లోహం | అవును |
| రాగి | లోహం | అవును |

తాంతవత ధర్మమును పాటించని లోహ పదార్థం ఏమిటి ? [ ]

(A) పాదరసం (B) సల్ఫర్

(C) మెగ్నీషియం (D) కాపర్

IGNITE PHYSICS THINK BETTER
ignitephysics.weebly.com

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com